# ధర్మబోధిని

[బ్రహ్మసమాజ సంఘము పక్షమున ప్రతి శనివారము ప్రకటింపబడును.]

ధర్మః ... స్మాత్ పరం నాస్తి ! ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮.
సంచిక ౫౦.

కాకినాడ:—శనివారము, డిశంబరు, ౧౭, ౧౯౨౧.

చందా సం॥ రు ౩.
విడిసంచిక అ ౧.


[illegible]

గోపాలుడవు నీవు గోవత్సమును నేను
నా యభావంబులను నన్నిటిని దొలగించి
పచ్చిక బయలులలో పలుమారు మేపించి
చల్లని నీరమును చక్కగా ద్రావించి
క్రూర మృగంబుల ఘాతుకంబుల నుండి
నన్ను రక్షించుచును నన్ను కనుపెట్టుచు
కడుప్రేమ తోడను కాపాడి ప్రోచెదీ
కరుణా సముద్రుడా కాపరివలె నన్ను
రాత్రియందు రక్షించి సేవ దీర్చుచును
నీతి మార్గంబులలో నడువ నేర్పుచును
గాఢాంధకారమగు కొండ చరియలలోను
కొంచెమయినను భయము కలుగనట్టులుగను
నాకు తోడ్పడుచుంటి నీ వెత్రిదండములు
నన్నాదరించుచు నా శత్రు బృందంబు
తలలు వంచెడి రీతి దండి భోజనమును
తప్పక సమకూర్చి దయతోడ మన్నించి
నా తలను చక్కగా నూనెతో నంటియు
నా గిన్నె నిండుగా నింపిన నది పొర్ల
క్షేమంబుగా నేను కృపా విశేషమున
ప్రభువగు నీ చెంత బాగుగా విలసిల్లి
భోగ భాగ్యంబులతో భూరి సంపదలతో
సర్వకాలంబును సంతోషముగ నుందు.

ద్వారమునకు అజ్ఞానమను తాళము వేయబడి యున్నది. ప్రేమ యను బీగముతో దానిని తెరువుము. తలుపును తీసినచో నీవు ప్రాణేశ్వరుని లేపగల్గుదువు. సహోదరా! ఇట్టి సౌభాగ్యమును నీవు పోగొట్టుకొనకుము సుమా. అని కబీరు నుడువుచున్నాడు.

హితుడా! ఈ శరీరము అతని వీణె. అతడు తీగెలను బిగించి దీనిపై బ్రహ్మగానము చేయును. తీగెలు తెగి బెల్లు బిగువు తప్పినచో వాద్యము కొంగాని దగును. బ్రహ్మ తప్ప మరెవ్వరు దానిపై పాడజాలరు. అని కబీరు చెప్పుచున్నాడు.

చెలీ! లెమ్ము ఇంకను నిదురబోకుము. రాత్రి గడిచిపోయెను. పగటిని గూడ పాడు చేసుకొందువా? మేల్కొని యున్నవారు ఆభరణముల పొందిరి. ఓ బుద్ధిహీనురాలా! నిదురించి నీవు సర్వమును గోల్పోయితివి. నీ ప్రియుడు మంచివాడే. నీవు తెలివి మాలిన దానవు. నీ భర్త యొక్క పాన్పును నీవు సిద్ధము చేయవైతివి ఓ ఉన్మత్తురాలా! వెకిలి క్రీడలయందు నీవు కాలము గడపితివి. నీ జవ్వనమును వృథగా పోనిచ్చితివి. అపుడు నీవు నీ ప్రాణేశుని ఎరుంగవైతివి. లెమ్ము! లెమ్ము! చూడుము. నీ శయ్య ఖాళీగా ఉన్నది. అతడు నిన్న రాత్రియే వదలి వెళ్ళెను. అతని గానము బాణము వలె ఎవ్వరికి గుచ్చుకొనునో ఆమెయే మేల్కొని యుండును, అని కబీరు అనుచున్నాడు.

# ఎక్కువవారు—తక్కువవారు.

—:o:—

II

(శ్రీ జనమంచి సీతారామస్వామిగారు)

రంతిదేవ రాజశిఖామణి చండాలుని, శూద్రుని, బ్రాహ్మణుని సమానముగ నాదరించి, తన యసాధారణ వితరణ విద్యాప్రావీణ్యము గనబఱచి, పూర్వ హైందవ విజ్ఞాన మాహాత్మ్యము సూచించి, యాధునిక భారతదేశంబునకు గూడ మార్గదర్శకుడై, నిరపాయంబగు కీర్తికాయంబున దేజరిల్లుచున్నాడు గదా. అట్టి మహనీయులకు జన్మభూమియైన దేశరాజమునందు మత వైషమ్యములు, దంభాచారములు, మొండి పట్టుదలలు బ్రబలి, యైకమత్యము జెఱచి, జాతీయ వికాసమున కడ్డుపడుట కంటె శోచనీయమగు విపత్తేది? కష్టసమయమున నందఱు నొకటే గాని, తక్కిన వేళలందు భేదము పాటింపవలసినది' యని కొందఱు వాదించెదరు. అది యుక్తియుక్తమా? సుగుణ మొకప్పు డుండవలయుననియు, మఱొకప్పుడు లేకపోవచ్చుననియు వాక్రుచ్చుట యెంత పరిహాసాస్పదము! ఇరుగు పొరుగు వారితో జీటికి మాటికి బోట్లాడుచు, నోటికివచ్చినట్లు తిట్టిపోయుచు నెప్పుడో యొకప్పుడు మీవంటి యుత్తములు లేరనుట గాని, యేదో కొంచెము సాహాయ్య మొనర్చుట గాని సౌజన్య మనిపించుకొనజాలదు. సహృదయులు సర్వకాల సర్వావస్థలలోను "తమయందు నఖిలభూతములందు నొక భంగి సమహితత్వంబున జరగువారు" గాని, కపటవర్తనులు గారు. అందుచేతనే గాంధి మహాత్ముడు గూడ మన నస్పృశ్యతను రూపుమాపువఱకు భారతజాతీయమోక్షము చేకూరదని నొక్కి వక్కాణించుచున్నాడు. అది కొందఱకు విషప్రాయమైనది. హిందూమతమునకు మరణ సమయము వచ్చెనను నాతని వాదము బయల్వెడలినది. పూర్వాచారదుర్గము నేలమట్టమగు నేమో యని జ్ఞానలవదుర్విదగ్ధులు "అలో, పొలో" యని విలపించుచున్నారు. అక్కడక్కడ ఖండనసభలు—వానిలో దీర్ఘోపన్యాసములు—సలుపబడుచున్నవి, ఇంత భయము—ఇంత కంఠశోషణము—ఇంత గందరగోళము నెందులకు? "అన్నము తాను పెట్టనియ్యడు—అడుగుకో నియ్యడు" అను సామెత ప్రకారము ప్రవర్తించుట ధర్మమా? సత్య మరయగా, హిందూమతము పేరుచెప్పి హిందువులలో నొక జాతిని—లక్షలకొలది మానవులను—అస్పృశ్యులుగా నెంచి యవమానపఱచు కుటిలస్వభావుల, గోముఖవ్యాఘ్రముల, పరపీడనాపరాయణత్వమునకు మృత్యువాసన్నమైనది గాని, మతమునకే యుపద్రవము సంభవింపలేదని నాయభిప్రాయము.

ఒకనా డొక బంధువు—వేదాంతశాస్త్ర పారంగతుడే—నాయొద్దకు వచ్చి "అస్పృశ్యతను గూర్చి గాంధిగారు తన యుపన్యాసములలోను వ్రాతలలోను వెల్లడించుచున్న యుద్దేశముల గనుగొనుచుంటివా? అవి మన హిందువులకు సమ్మతములగునా? స్వరాజ్యోద్యమ మను మిషచే వర్ణసాంకర్య మొనరించి దేశమును పాడుచేయుటకు గాక, మాలవాండ్ర జోలి మ కెందులకు? మన తాత ముత్తాత లెవ్వరైనను చండాలుర నెన్నడైన దగ్గఱకు రానిచ్చి యెరుగుదురా? అల్లంత దూరమున బ్రాహ్మణు డెదురైన చో చేతులు జోడించి వెనుకదారి పట్టవలసినదే" అని యిచ్చవచ్చినట్లు కొంతసేపు రౌద్రముగ సంభాషించుచు గాంధి నిరసన వాగ్విషధారల గురిపించెను. ములుకుల బోలు నప్పలుకు లాలకించి, లోలోన జింతించుచు నేనిట్లంటి. "రాజకీయ విషయములందు నాకభిరుచి లేకపోవుటచే గాంధిగారి యుద్యమమంతను గూర్చి నేనేమియు జెప్పనేరను గాని, అస్పృశ్యతను గుఱించి యాయన నుడివినదెల్ల నాకు నచ్చెను. అస్పృశ్యతా నివారణమువలన దేశమునకే యనర్థము రాదు. జగద్బాంధవు డెప్పటివలెనే యుదయింపకపోడు. గాంధి మహాత్ముడు మతద్రోహి యనుటయే మతద్రోహము. అహింసా పరమోధర్మః అనునదె యాయన జీవితసారము. మన యుద్గ్రంథములు గూడ సర్వజన సౌభ్రాత్రావశ్యకతను బోధించుచునే యున్నవి. మానవులలో గొందఱను శునకాది జంతువుల కంటె హీనజాతిగా జూచుట మహాపాతకము గాదా?" అందుల కాతడు మొగము జిట్లించుకొని తన యాగ్రహమంతయు నామీద గ్రక్కలేక కాబోలు "నీవు గూడ నట్లనెదవని నేననుకొనలేదు" అని మాత్రము పలుకుచు వెడలిపోయెను.

అట్టి దుర్బుద్ధులకు వశులై హిందువుల మని చెప్పుకొనువారు హిందూమతము నగౌరవపఱచుచున్నారనుట దోషము కాదు. స్వర్గమను నది యొకటి కలదనియు, భగవంతు డందులో బ్రాహ్మణులకు మాత్రమే ప్రత్యేక పీఠములు (Reserved Seats) ఏర్పరచి యుంచుననియు, మహమ్మదీయ క్రైస్తవ చండాలాది జనంబులను నరకములో బడవైచి సల సల మఱుగు నూనెలో ముంచి యేడ్పించుననియు నేను నమ్మను.

---

# జనుల యొక్క ప్రీతి.

—:o:—:o:—

జనుల ప్రీతిని గోరుట మనుష్యునికి సహజము. మానవుడు సాంఘికజీవి. సంఘములో పుట్టి సంఘములో పెరిగి సంఘములో సుఖించువాడు. తోడి మనుజుల సాయము లేక అతడు శరీర పోషణమును చేసికొనజాలడు; మనోవికాసమును బడయజాలడు. ఆత్మాభివృద్ధిని గాంచజాలడు. అందుచేతనే అతడు సంఘముయొక్క ప్రీతిని అభిలషించుచుండును. సంఘము తన్ను బహిష్కరించుచున్న అతడు గజగజ వణకుచుండును. ఎండ [illegible] ఎన్ని యోగవిద్యల సేవచేసిన గాని అతడు సౌఖ్యము ననుభవింపజాలకున్నాడు. ప్రొద్దున లేచినది మొదలు మనము పరులతోనే పని. వారు మొగము చిట్లించుకొని మూతి ముడుచుకొని, కూరుచున్న మనకు జీవనము గడచుట దుష్కరము. ఇంటి వెచ్చము లిచ్చు వర్తకుడును, గుడ్డల నుదుకు చాకలియు, క్షౌరము చేయు మంగలియు, చాకిరి చేయు పనివాండ్రును కట్టగట్టి పని మానుకొన్న,

ఎట్టి ధనవంతుడైన బ్రదుకజాలడు. సాంఘిక బహిష్కారము భయంకరమైన ఆయుధము. కత్తి పోటులను తాళవచ్చును. కఱ్ఱ దెబ్బలను సహింపవచ్చును. ఫిరంగి గుండ్లనైను ప్రతిఘటింపవచ్చును. కాని సంఘముయొక్క బహిష్కారమును ఓర్చుకొనుట మాత్రము సులభసాధ్యము గాదు.

కాని అత్యంత భయోత్పాదకమైన ఈసంఘ బహిష్కారము సత్యవంతులను చలింపజేయలేదు. జనుల ప్రీతిని కోల్పోవుదుమేమో యని భయపడి వారు సత్యమును వదలింపజాలేదు. సత్యబలముచే అమ్మహాత్ములు ప్రజాభిప్రాయమును లోంగదీయుటకై ప్రయత్నించిరి, ప్రజాబలముకన్న ధర్మబలము అధికమైనదని వారు దృఢముగా నమ్మియుండిరి. అమ్మహనీయులు విశ్వసించినట్లే సత్యముయొక్క బలము ముందఱ ప్రజలయొక్క సాంఘిక బలమంతయు నిరర్థకమయ్యెను. ఒక్క సత్యవంతుడు మహాశక్తిమంతులగు వేనవేల ప్రజలను ఓడింపగల్గెను. ఒక్క రామమోహనుడు కోట్లకొలది హిందూ ప్రజల ప్రతిఘటించి నిలిచి క్రూరమైన సహగమన దురాచారమును రూపుమాపగల్గెను. ఒక్క వీరేశలింగ పండితుడు వేలకొలది పూర్వాచార పరాయణుల మూలకు దోచి వితంతూద్వాహాచారమును దేశమునందు స్థాపింపగల్గెను.

జనులు చూపెడు ప్రీతి, అప్రీతిని బట్టి ఒక విషయము యొక్క సత్యాసత్యముల నిర్ణయింపజనదు. ప్రజ్వరిల్లు ప్రజోపకారమునకు పాత్రమైనప్పుడు బుద్ధిమంతుడెక్కుడు శ్రద్ధతో తద్గుణాగుణముల పరిశీలింపవలయును. ఆకారణము చేతనే (The unpopularity of a cause is a divine challenge for its careful study) అని యొక ధీశాలి నుడివియుండెను. జన బాహుళ్యము సాధారణముగా ఆచారబద్ధమై యుండును. తమ తండ్రి తాతలు త్రొక్కిన మార్గమును దక్క వేఱు మార్గమున నడచుటకు వారు సమ్మతింపరు. అందుచేతనే బహుజనుల అనాదరణమునకు గుఱియైన విషయమును ఎక్కుడు జాగరూకతతో పరిశీలించుట మన ధర్మము. లోకపూజ్యులయిన మహాత్ములు జనప్రీతిని పాటింపక తమకు తోచిన సత్యములను జగమునకు వెల్లడించిరి. సత్యమును ప్రకటించిన అమ్మహాపురుషులను ప్రజలు బహువిధముల గాసిపెట్టిరి. చెఱసాలలలో బంధించిరి, సంఘము నుండి బహిష్కరించిరి. నానావిధములైన వెతల పాలుచేసిరి. తాము పడిన యిట్టి యిడుముల మూలముననే సత్యము యొక్క విలువను ప్రపంచమునకు చాటి ప్రజలు సత్యమును స్వీకరించునట్లు చేసిరి.

సత్యవిశ్వాసి యెన్నడును తన సత్యమును లోకము స్వీకరింపకపోయెనే యని ఆతురతపడడు. పూర్వాచార బద్ధులగు జనులు తమ అభిప్రాయములను అంత త్వరగా మార్చుకొనజాలరు. అంత మాత్రముచే సత్యమునందు విశ్వాసము గోల్పోవగూడదు. "Despondency is in reality the child of egotism" నిరాశ అహంకారజనితము. అతడు తన బలమునే చూచుకొనుచున్నాడు గాని దుర్జేయమగు ధర్మబలమును చూచుటలేదు. అదృశ్యహస్తము అనేక మహాశక్తులు సత్య విజయమునకై తోడ్పడుచుండును. ఈశ్వరునియందు మనకు విశ్వాసమున్నచో ధర్మవిజయమునందును, సత్య విజయమునందును, మనకు నిశ్చలమైన నమ్మకముండవలయును. సత్యము జయించునట్లు చేయుట మన పనియేగాక మనకంటె అధికముగా భగవంతుని పనియని గూడ మనము గుర్తింపవలయును. సత్య ప్రచారమునందు మనము చూపెడు పట్టుదలను బట్టియు, మనము చేసెడు త్యాగమును బట్టియు, తత్సత్యము జనుల ప్రీతిని పొందునని మనము గట్టిగా నమ్మవలయును.

వా. వ.

# లేఖలు.

—:o:-:o:—

## అనాథ జంతు శరణాలయము.

దయామిళిత కోమల హృదయులారా?

మన హిందూ ధర్మశాస్త్రము ననుసరించి గోవులు పవిత్రమయిన వనుట యెల్లరకు విదితమే. అట్టి గోవులను వార్ధక్యదశయందు కటికవారి కమ్ముచుండుటయు వారు వాటిని చంపుటయు మన చెవులార వినుచు కనులార జూచుచున్నారము కదా? అట్టి గోవుల బాధ తప్పించి సాధ్యమైనంత వరకు సంరక్షింపవలయునను కుతూహలమున మా గ్రామమున "అనాథ జంతు శరణాలయము" అను పేర నొక సంఘమును గతనెల తే ౨౩ దిని స్థాపించితిమి. ఈకార్యమొకరివలన జరుగునది గాదను సంగతి తామెల్లరకు తెలిసిన విషయమే. గావున దయార్ద్రహృదయులగు వారెల్లరు స్వహస్త పరహస్తములచే ప్రస్తుతముగా గాని, సంవత్సరవారీగా గాని, తమకు తోచిన ద్రవ్యమును సహాయము చేయ ప్రార్థించుచున్నారము. లేనియెడ తమ ప్రాంత్యముల నిట్టి దానిని స్థాపింపగోరుచున్నాము.

ఇట్లు విధేయులు,

| | |
|---|---|
| బొంతల కోడూరు, | వడిగె వెంకటరమణ, |
| పొన్నాడ పోష్టు, | వాలిశెట్టి వసంతరావు, |
| శ్రీగాకుళం దరి. | కార్యదర్శులు. |

## కాకినాడ బ్రాహ్మసమాజము.

౧౧-౧౨-౨౧ ఆదివారము సాయంకాలము అయిమన్నర గంటలకు సమాజ మందిరములో బ్రహ్మోపాసన జయప్రదముగా జరిగెను. మవుల్వీ సయ్యదు హమీదు సాహేబుగారు కోరాను నుండి ప్రార్థన యెట్లు చేయవలసినది తెల్పియున్నారు. శ్రీయుత వింజమూరి లక్ష్మీనరసింహారావు గారు ఆచార్యులుగా యుండిరి. ౧౪-౧౨-౨౧ రాత్రి ఏడున్నరగంటలు మొదలు శ్రీయుత పెద్దాడ రామస్వామి ఎమ్. ఏ. గారి యాజమాన్యము క్రింద పౌర్ణమీ సమ్మేళన సందర్భమున భజన జరిగినది. హృదయరంజకముగా భక్తిప్రేరితముగా శ్రీయుత ఇ. సుబ్బకృష్ణయ్యగారు వ్రాసిన కీర్తనలు పాడబడినవి. తిరిగి యథాప్రకారము ౧౮-౧౨-౨౧ తేదీని అయిమన్నర గంటలకు యుపాసన జరుగును. శ్రీయుత పెద్దాడ రామస్వామి ఎమ్. ఏ. గారు ఆచార్యులుగా నుండ కోరబడిరి.

వాడ్రేవు రామమూర్తి.

సత్యమేవ జయతే

# ధర్మసాధని

శనివారము, డిశంబరు, ౧౮, ౧౯౩౭.

## వివిధ మతస్థులందు మైత్రి.

భారతవర్షము ఆధ్యాత్మిక చింతనమున కయి జీవితముల ధారపోసిన మహాత్ములకు మొదటి నుండియు పుట్టినిల్లు. ప్రాచీన ఋషులు తత్వ విచారమునందు, ధర్మసాధనమునందు గాంచిన గభీరత యావత్ప్రపంచమునకు నేటికి సహితము విస్మయము గొల్పు చున్నది. బుద్ధ, శంకర, రామానుజాది మహానీయులును, కబీర్, నానక్, చైతన్య, తుకారామ్, మొదలగు భక్తులును, రామమోహన, దయానంద, వివేకానందాది సాధకులును, మన దేశమున ఆధ్యాత్మిక కృషిని ఇప్పటి వరకు ఒక్క విధమున సాగించిరి. రాజకీయముగ, అర్థికముగ, మన దేశస్థులు పూర్వమున ఎట్టి ఘనత వహించినను, దానిని మించిన ఘనత వారి ధార్మికౌన్నత్యము మూలముననే మన దేశమునకు చేకూరినది. ఆధ్యాత్మిక సంపదకు మన దేశము అగ్రస్థానము వహించినట్లు విదేశ వాసులును అంగీకరించిన విషయము. నైసర్గిక పరిస్థితుల యానుకూల్యముచే నేమి, ఉదర పోషణమునకయి పోరాటము లేకపోవుటచే నేమి, భారతీయులు ఆత్మ విచారమునకు విశేష కాలము వినియోగించి యుండుట అధికమగు నభివృద్ధి బడసిరి. భిన్న మతస్థులు ఒక తెగ తరువాత నొక తెగ దండెత్తి వచ్చుటచే వారితో తరచు సంఘర్షణములు కలుగుచు తమ యాధ్యాత్మికానుభవముల విపుల పరచికొని ధర్మ సమన్వయమునకు దారి దీసిరి. మహమ్మదీయుల దండయాత్రలు హిందూ మహమ్మదీయ మతముల సామరస్యమునకు తోడ్పడెను. ఆంగ్లేయుల దాడి క్రైస్తవ మతము తోడి మైత్రికి సాయపడెను. నవయుగమున రామమోహన కేశవ చంద్రాదుల ప్రయత్నముల మూలమున బ్రాహ్మసమాజము సర్వ మత సమన్వయము మహా సిద్ధాంతముగ ప్రతిపాదింప గలిగెను. మతములు ఆకారమునందు ఎంతగా భేదించి యున్నను, తత్వమునందు మాత్రము ఒక్కటిగనె యున్నవను విషయము భిన్న మతములను పరిశీలించి లోకమునకు మొట్టమొదట రామమోహనుడు నిర్ధారణగ వెల్లడించెను. అద్యాది క్రమముగా సర్వ దేశములందు సర్వ మతస్థుల అంగీకారము బడయుచున్నది, దాని ననుసరించి సర్వ మతస్థులందు మైత్రి స్వాభావికముగ నేర్పడ నున్నది.

రాజకీయావసరములను బట్టి వివిధ మతస్థులలో స్నేహము ప్రబలుట ముఖ్యమని కొందరు తలపోయు చున్నారు. స్నేహమున కవకాశమె లేని సందర్భములందు స్నేహము కుదురుట దుస్తరము. అందుకై ఎవరెంత పాటుపడినను వ్యర్థమె. మతములందు వైరుధ్యమె యుండిన యెడల దేని నిమిత్తమును భిన్న మతస్థులు చేరజాలరు. ఎప్పుడైన చేరినను వెంటనె చీలి పోయెదరు. ధర్మము విశ్వజనీన మని గుర్తించిన వాడు గాన, గాంధి మహాత్ముడు వివిధ మతావలంబకులు సోదరులవలె పరస్పర మైత్రితో సదా జీవింప గలరని దృఢముగ విశ్వసించి వివిధ మతముల మైత్రిని సూచించు భిన్న వర్ణములతో గూడిన పతాకము భారత జాతీయ పతాకముగ నుండ వలెనని ఆదేశించెను. సర్వ మతస్థులు సర్వదా మైత్రితో వర్తిల్ల వలయు ననియె యాతని యాశయము. నేడు ఒక అవసరమును బట్టి కలిసినవారు రేపు మరొక అవసరముచే విడిపోవుదురు. అవసరములు తాత్కాలికములు; ఎప్పటి కప్పుడు మారునవి; మరియు స్వార్థముతో గూడినవి. వానిని ఆధారము జేసికొని జాతిని నిర్మింప జూచుట హాస్యాస్పదము. కాని కొన్ని యవసరము లందె మహాదర్శములు వెలువడును. ఆ యవసరములు ఈశ్వర కల్పితములు. వాని మూలమున ఈశ్వర విధానములు నెరవేరును. వాని యంతరార్థములు లయిన యుత్తమ భావములను మహాత్ములు ప్రకటింతురు. వానికి లోనయిన వారెల్లరు ఆ భావములకె వశు

లగుదురు. భిన్న మతస్థుల తీవ్ర సంఘర్షణములు, ధనాశాపరుల క్రూరదండయాత్రలు, భారత వర్షమున సంఘటిల్లి చిత్రము లయిన యవసరము లేర్పడి ధర్మ సమన్వయము, ధర్మబలము నిరూపితము లగుచున్నవి. ఆ యవసరములను స్థూల దృష్టితో చూచి రాజకీయములని, లౌకికములని త్రోసిపుచ్చక వానినెల్ల భక్తిపూర్వకముగ స్వీకరించి ధర్మ వికాసమునకు వినియోగించి వివిధ మతస్థులందు, వివిధ దేశస్థులందు మైత్రిని శాశ్వతముగ నెలకొల్పి భారతీయులు యావత్ప్రపంచము యొక్క కృతజ్ఞతకు పాత్రులగుదురు గాక !

---

నిరోధ శాసనములు:—

హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, సిక్కులు, పారసీకులు మున్నగు వివిధ మతస్థులు మైత్రితో నుండవలెనని, భారతీయులు రాజ్యమును ప్రతిష్ఠించి దేశములోని దారిద్ర్యము పారద్రోల వలెనని ప్రకటించు జాతీయ పతాకము నిలుపువారిపై, ఖద్దరు బట్టలు వ్యాపనములోనికి తెచ్చుటకు వీథులవెంట బోయి వానినమ్ము స్త్రీపురుషులపై, కల్లుసారా అంగడుల కరిగి భ్రష్టులగు వారిని బ్రతిమాలి మద్యపాన పిశాచమునుండి తప్పించుటకు యత్నించు సేవకులపై, దేశమున అశాంతి ప్రబలి యల్లరులు జరుగకుండ శాంతి వాతావరణము కాపాడుటకై పూనుకొను సైనికులపై, వైరమూని దొరతనమువారు నిరోధ శాసనముల ప్రయోగింప మొదలిడిరి. దేశ మిక వర్ధిల్లుటెట్లు ? పైకి సదుద్దేశముల తెలుపుచు, దుర్వృత్తితో మెలంగుచున్నారని ఋజువున్నప్పుడు వారిని ఆటంకపరచుట విధాయకమె. కాని అందులకు ఋజువేది ?

---

ఖద్దరు బట్టలపై పన్ను:—

వాద్వాన్ సంస్థానాధీశుడు ఖద్దరు బట్టలమీద మూడు విధములయిన పన్నులు వేయుచున్నాడట. వడికినందు కొక పన్ను. నేసినందు కొక పన్ను. ఎగుమతి చేసినందు కొక పన్ను. ధరించినందు కింకొక పన్ను కూడ ఏల విధించలేదో !

---

బార్డోలి తాలూకాలో అస్పృశ్యత:—

మహాత్మా గాంధి ఇటీవల బార్డోలి తాలూకాను సందర్శించి ఆ తాలూకా వాసులు అస్పృశ్యతను తొలగించుటలో నింతవరకు గావించిన పని ప్రశంసించి వారు పంచముల యిష్టము పోయి పంచములు తమ పిల్లలను జాతీయ పాఠశాలలకు పంపునట్లు ప్రోత్సహించవలయునని కోరెను. అస్పృశ్యతను తొలగించు విషయమున గాంధి మహాత్ముఁ డెట్టి పట్టు పట్టినది చాలుటకు ఇది మరియొక నిదర్శనముగా నున్నది. తీర్మానములో దానిని గూర్చి రెండుముక్కలు చేర్పించుటలోనె తన పని ముగిసెనని ఆతఁడు తలంచుట లేదు.

---

కర్నూలు తాలూకాలో కరవు:—

కర్నూలు తాలూకా కరవున కిరవైనట్లు నిశ్చయించి అచ్చట కొన్ని రోడ్లు మరమ్మతు చేయించుచు బీదలకు పని కల్పింప దొరతనమువారు తీర్మానించుకొనిరి. కూలివాని మీఁద ఆధారపడిన వారికి అన్నము పంచిపెట్టుట కేర్పాటులు కూడ చేయబడుచున్నవట. రాట్నములు ఆ తాలూకాలో బాగుగ వాడుకలోనికి వచ్చునట్లు చేయుట యుంచిది. ఆ ప్రయత్నము మూలమున పురుషులకు, స్త్రీలకు, పిల్లలకు అందరికి వృత్తి యేర్పడును

---

కాశీ హిందూ విశ్వ విద్యాలయము:—

ఈ విశ్వ విద్యాలయము యొక్క కాన్వకేషన్ ఈ నెల ౧౮ తేదిన మైసూరు మహారాజుగారి యాజమాన్యమున కాశీ నగరమున జరుపబడెను. ప్రాచీన హిందూ విద్యా సంపత్తిని నవయుగ విజ్ఞానముతో మేళవించి పెంపొందించుట విశ్వ విద్యాలయాదర్శమని మహారాజుగారు తమ ప్రసంగమున తెలిపిరి. విశ్వ విద్యాలయమునకు మహారాజుగారె ఛాన్సెల్లరుగా నున్నారు. అనిబెసంటమ్మగారు 'డాక్టర్ ఆఫ్ లెటర్సు' బిరుదు, మరియొక నారీమణి 'గ్రాడ్యుయేటు' బిరుదు బడసిరి. ఇట్లు బిరుదులు పొందిన వారింక కొందరు గలరు. కలకత్తా వాస్తవ్యులు బి. బార్వాగారు ఒక లక్ష యిరువది వేల రూపాయలు విద్యాలయమునకు దానము చేసిరి. విద్యాలయము క్రమోన్నతి గాంచుచున్నందులకు సంతోషించుచున్నాము.

---

# మూఢవిశ్వాసములు.

పూర్వాచార పరాయణత్వము మనలో మిక్కిలిగ గలదు. కొన్ని సమయములం దది సదుద్దేశ ప్రేరితము గాక మూఢభక్తి, అవిశ్వాసములకు గురియై యుండును. మనుష్యుల కది తగదు. జ్ఞాన వికాసము బొందనేర్చిన యనేకు లద్దానిచే నశించిరి. లోకోత్తర పురుషు లగుటకు బదులు కూపస్థ మండూకములై బాహ్య ప్రపంచ వర్తనములందు తగులము లేక పేరు చెప్పకయె మడిసిరి. జ్ఞానదృష్టిగల సకల జనులు మూఢభక్తిని విడిచి యుత్తమ మార్గమున మెలగుట మేలు. ఈశ్వరాన్వేష తత్పరుడై పిచ్చి నమ్మకములతో కాలము ద్రోసెనేని వానిజన్మము వ్యర్థము. జ్ఞాన సంపాదనమున కది ప్రతి బంధకము. దానిని పరిమార్చి యున్నతిని బడయ నుంకింపవలెను. ఈశ్వరేచ్ఛలు వానిలో బుట్టక పోయిన చెల్లుగాని యిది మాత్రము వలదు. మూఢవిశ్వాసి కన్న నాస్తికుడు మేలు.

కారణ సహితముగాని మూఢవిశ్వాస జనిత జ్ఞానము కొన్ని దేశములందు ప్రబలి యరాజకమును బుట్టించెను. రాష్ట్రములు పాడయినవి. జను లంతరించిరి. రాజులు దుష్కీర్తికి పాలయిరి. ఇక మన మద్దానిని ప్రధానముగ జేసికొన్న సుఖపడుదు మనుట తప్పు మాట. అది యుండుటచే బుద్ధిశాలురు సయితము బుద్ధిహీనులతో జేర్పబడుదురు, దాని బారికి జిక్కక సర్వులు యత్నించెదరు గాక !

పూర్వకాలమునందు పాఠశాలోపాధ్యాయులు సర్వజ్ఞ మూర్తులుగ భావింప బడుచుండిరి. వారు తమకు తెలియని విషయములలో కూడ జోక్యము పుచ్చుకొని తెలిసిన విధమున నటించిరి. వారి మాటలు యథార్థములని గణింప బడుచు వచ్చినవి. చదువరులు గానివారు మొట్టమొదట వానిని విశ్వసించిరి, పిమ్మట చదువరులు విశ్వసించిరి. కొంతకాలమున కాబాల గోపాలముగ వానిని విశ్వసించిరి. ఎవరికైనను గాని యోచించు నంతటి ధైర్యము లేక యుండెను. ఈ ప్రకారముగ ననేకములు సత్యములు గాకున్నను ఆచారములలో బ్రవేశించి ప్రజలను మూఢులుగ జేసినవి. గట్టి పట్టుగల యీ వ్యవహారము లిపుడు పోగొట్టు కొనవలెనన్న దుస్తరముగ దోచును.

మూఢభక్తి జనులలో బుట్టుట కనేక కారణములు గలవు. ప్రపంచ సుఖములను బ్రధానముగ గోరి యాచారము లెట్లున్న తమకు వచ్చిన దేమి యని కొందరు తలంచిరి. వ్యవహారములు పెరిగిన కొలది తమకు భక్తి విజృంభించునని కొందరను కొనిరి. ఆచారముల బెక్కు చేయుచుండిన తమ్ము జూచి యితరులు కీర్తింతురని కొందరు భావించిరి. శాస్త్రములు ఈశ్వరదత్తములనియు వానిని మార్పుటకు గాదనియు కొందరు వచించిరి. ఆచారములను ఖండించిన యెడల మతాధికారులకు తమ నోటికూడు పోవునని తామె భయపడిరి. స్వకపోల కల్పనాశక్తిని బ్రకటింప దలచి కొందరు కొన్ని వ్యవహారములు హెచ్చించిరి. ఇన్ని కారణము లుండుటచే నానూతన శక్తి పలువుర మనోబలమును నిర్మూల పరచినది.

కోతులకు పుట్టుక తోడనే మూతులు సొట్టగ దిరిగి యుండును అది స్వభావధర్మ మగుటచే నంతకంటె వింతగ తోచదు. మూఢ విశ్వాసములచే మన మొక్క ముఖములు గూడ వంకరలు పోవును; కాని కోతుల కున్న చక్కదనము గూడ మన కలవడ నేరదు.

మన యాచారము లన్నియు మూఢమతి సమ్మతములని సంఘ సంస్కర్తలు భావింపరాదు. సంస్కరణమును బుట్టించు సమయమున నన్నిటిని పోకదోలరాదు. పనికి వచ్చునవి యుంచుకొని తక్కుగలవానిని విసర్జించవలెను. ఈశ్వరుడు సర్వ శుభముల నొసగి పిచ్చి నమ్మకముల బోగొట్టి మనల నాశీర్వదించు గాక !

(Bacon) వే. వెం.

## విజ్ఞప్తి.

ధర్మసాధనికి చందాదారులుగ నుండగలరని తమకు తోచిన వారి విలాసముల తెలుప పత్రికాభిమాను లెల్లరు ప్రార్థితులు. ధ. సం.

## శ్రీరామ విలాస గ్రంథమాలిక.

శ్రీ చెలికాని లచ్చారావుగారు, (సంపాదకులు)

### శతకముల ప్రథమ సంపుటము.


ఇయ్యది పూర్వాధునిక సుప్రసిద్ధాంధ్ర కవివరులగు బమ్మెర పోతన్న ధూర్జటి కూచిమంచి తిమ్మకవి అడిదము సూరన్న ప్రభృతులగు నిరువది మందిచే రచితములగు శతకరత్నంబు లిరువదిగలిగి నాలుగువందల పుటలతో నొప్పుచు చదువరుల సౌఖ్యార్థమై చక్కని బైండు చేయబడి విరాజిల్లుచున్నది. భుక్తిముక్తి ప్రదంబులగు నీ శతకరాజంబు లొకతరి చదివిన విడువ మనస్కరింపదు ప్రతియింట నలంకరింప దగినది. వెల రు 2-8-0 లు మాత్రమే. విడి శతకములు గూడ దొరకును.

### దోమాడ యుద్ధము.

(చరిత్రాత్మకమైన నవల)

ఇయ్యది జగత్ప్రసిద్ధంబగు బొబ్బిలియుద్ధము తరువాత దోమాడవద్ద పద్మనాయక వెలముల మధ్య జరగిన యుద్ధకథ. ఇందు వెలమవీరులు దేశ, ప్రభుభక్తి విశ్వాస తత్పరమతులై ప్రాణంబులు తృణప్రాయంబులుగ నెంచి రణరంగంబున తమ యపకర్త్రిని కర్త్రి పరాక్రమాదుల వెల్లడించి ధన్యత గాంచిన వీరవరుల యద్భుతచరిత్ర ప్రతిఫలించును. పోస్టేజీతో రు 0-10-0 లు. అర్థణా బిళ్ళ నంపిన 1922 సంవత్సరం క్యాలెండరు వెల్లవారికి ఉచితము.

మేనేజరు, శ్రీరామ విలాస గ్రంథమాలిక,
చిత్రాడ, పిఠాపురం, గోదావరి జిల్లా.



## ఫౌంటెన్ కలము.

1. "బ్లాకు బర్డు" ఫౌంటెన్ పేనా, 12 ct బంగారు పాళీతో రు. 3-0-0
2. "హార్డు వేరు" ,, 14 ct ,, 2-8-0
3. "స్వాన్" ,, 14 ct బంగారు పాళీతో కలది. ప్రశస్తమైనది 5-8-0
4. "వాటరుమెన్ ఐడియల్" ఫౌంటెన్ పేనా 14 క్యారట్ల బంగారు పాళీ కలది. మిక్కిలి నాణ్యము 7-0-0
5. "ప్రీమియరు" ,, 14 ct బంగారు పాళీతో ,, 5-8-0

కలములు వి. పి. గా పంపబడును. వ్రాయునపుడు, సన్నపుపాళీ కావలెనో, ముదుగుపాళీ కావలెనో వ్రాయవలయును. మేము మంచి కలములను చక్కగా పరీక్షించి చూచిన పిమ్మటనే పార్సిలు ద్వారా పంపుదుము. కావున, దూరమునందున్నవారు నమ్మకము కలిగి బంగీలద్వారా వారికి కావలసిన కలములు తెప్పించుకొనవచ్చును. కలయువారు ఈక్రింది అడ్రెసుకు వ్రాసికోవలెను.

యమ్. హెచ్. రావు అండు సన్సు, తపాలాపెట్టె నెం. **29**, కాకినాడ.

## P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

### శాక్కరయను పంచదారబిళ్లలు.

చెక్కరకన్న 550 మణుగులు తీపు అధికముగా గల శాక్కరైన్ అను వస్తువు చిన్న బిళ్ళలుగా మాలో అక్కడ స్వేచ్ఛగా సీమలోనుంచి తయారు చేయబడి తెప్పించి అమ్ముతూయున్నాము. ఒక శేరు పాలు, లేక కాపీ లేక, తేయాకును ఒకటి లేక రెండు బిళ్ళలు వుపయోగించినా ఒక పిడికెడు శాక్కరను వుపయోగించినా యెంత మదురమున్ను తీపుండునో అంత తీపున్ను యిచ్చును. మనం సాధారణముగా వాడుకొను చక్కరనియే వుపయోగించిన మనుమాత్రరోగులకున్ను చక్కర వుపయోగించిన యెడల మదుమూత్రములు వచ్చివేనును అని సంకోశపడేవాళ్ళకున్ను "శాక్కరైన్" చాలా వుపయోగముగల వస్తువు చక్కరకన్న వెల సరసము. చక్కరయొక్క దుష్గుణమునకు బయపడి అనేకులు చక్కరలేకుండనే కాపీ, తేయాకు, పాయసము మొదలైన పానములు భుజించగలరు. అటువంటి వార్లుకున్ను "శాక్కరైన్ యొక్క" వుపయోగము యింతేయని లెక్కపెట్ట వీలులేదు.

సీసా 1 కి అ 0-8-0, వి. పి. శెలవు 1 మొదలు 12 సీసాలవరకు పంపను అ 8 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1922 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| లోమర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
| --- | --- | --- |
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, [illegible],

జెణుకులు, బెళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రీరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాసు.

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

## జీవామృతము.

రక్తమును వృద్ధిజేయును. మేహవాత నొప్పులను బోగొట్టును. అన్నివిధములగు బలహీనతలను అణచును. ప్రమేహ రోగములకు మంచిది. గుండెదడను నివారణజేయును. గర్భకారకములను దరుగును. బాలురకు గర్భిణీలకు నుత్తమము. చనుబాలను వృద్ధిపరచును. మూర్ఛలకు మంచిది, మెదడుకు బలమును గలుగ జేయును, నరములకు శక్తిని హెచ్చించును. విద్యార్థులకు ప్రాణమిత్రము. ప్రాణ శక్తిని హెచ్చించును. క్షయరోగులకు మిగుల మంచిది. కాసరోగులకు అమృతము గుండెకాయకు మిక్కిలి బలము నిచ్చును. ఊపిరి తిత్తులకు అధికబలము జేయును. ఉబ్బసరోగులకు మిగుల హితము.

వెల బుడ్డి 1-కి రు 3-4-0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము.
పండిత్ మదరాసు.

ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్పన్ వీధి, జి. టి. మదరాసు.



Reg. No. M. 1094.
The Dharma Sadhani, Cocanada.

Printed & Published at the Dharma Sadhani Press Cocanada, by the Editor, K. Hanumanta Rao.


To M. R. Ry. V. P. Rs. As.

16 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundr

